పేదల సొంతింటి కల నెరవేర్చడమే
కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్

వరంగల్ మహా; వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్‌లు గురువారం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తున్నారని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఆయుబ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, అధికార ప్రతినిధి శేఖర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధకులకు
శుభవార్త రాబోతుందా?
ప్రభుత్వం నుంచి అందుతున్న సంకేతాలు
సంగిశెట్టి క్రిస్టఫర్ మలిదశ ఉద్యమకారుడు

వలిగొండ, మహా: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన సాధకులకు శుభవార్త రాబోతుందా అనే సందేహాలు కలుగుతున్నాయని టియు జేవీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్ అన్నారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉద్యమకారుల అంశంపై దృష్టి సారించబోతుందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఉద్యమకారులు ఉద్యమకారుల అంశాన్ని ఎప్పటికప్పుడు పదిలంగా ఉంచాలని ఆయన అన్నారు ఉద్యమకారులను గుర్తించినట్లయితే ప్రభుత్వం మరో పదేళ్లు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు లేకుంటే ఉద్యమకారుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు

భాస్కర్ రావుకు ఐఏఎస్ కు సన్మానం

యాదాద్రి భువనగిరి, మహా: యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు కేంద్ర ప్రభుత్వం ఐ.ఎ.ఎస్. గా హోదా ఖరారు చేయడంతో గురువారం రోజు భువనగిరి, చౌటుప్పల్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు, సూపరింటెండెంట్లు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ల పనితీరుపై మంత్రి తుమ్మల సమీక్ష

హైదరాబాద్, మహా : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన శాఖ లోని వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇతర పాలన వ్యవహారాల పై అధికారులతో ,కార్పొరేషన్ చైర్మన్ల తో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ట త్మకంగా వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయిస్తున్నదని, అందుకు అనుగుణంగా వార్షిక ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని రైతులకు మేలు చేయాలని సూచించారు. ఈ సమావేశం లో తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

బీసీ పక్షపాతి కాంగ్రెస్ పార్టీ
రాష్ట్ర చరిత్రలో బీసీలకు మేలు చేసింది ప్రజా ప్రభుత్వం

- బీసీల అభ్యున్నతి కోసం అప్పటికే రెండు బిల్లులు తెచ్చాం
- మరో మూడు బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నా.యి
- మునిసిపాలిటీలలో బీసీలు సత్తా చాటాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, మహా : రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ ఎక్స్ టెండెడ్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో మాట్లాడుతూ, బీసీ ముఖ్యమంత్రి అయ్యే టైంలో అవుతారంటూ మున్ముందు బీసీలకు చాలా అవకాశాలు వస్తాయని తెలిపారు. అవకాశం ఉన్న ప్రతీ చోట బీసీలకు పదవులు ఇస్తూ వెళ్తున్నామని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం అనంతరం కుల సర్వే నిర్వహించిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.కుల సర్వే ద్వారా బీసీలము 56 శాతం ఉన్నామని అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చామన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి పూర్తి చిత్తశుద్ధి ఉందని, అందుకే రెండు చట్టాలను తీసుకు రావడం జరిగిందన్నారు. మరో మూడు బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయన్నారు. కష్టపడి పనిచేస్తే ఎవరి వాటా వాళ్లకు వస్తుందని.. దీనిని ఎవరూ ఆపలేరని అన్నారు. రాబోయే రోజులు అన్నీ బీసీలవే అని కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, * రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని, రాహుల్ గాంధీ హయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్ట బద్ధత తెచ్చుకుంటామన్న విశ్వాసం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. దేవుళ్ల పేరిట రాజకీయాలు దేశానికి మంచిది కాదని, కులం, మతం అనేవి మన పిల్లలకు భవిష్యత్తును తీసుకురావని మహేశ్ గౌడ్ అన్నారు. రాముడు, అంజనేయుడి పేరు చెప్పి బీజేపీ వాళ్లు ఓట్లు దండుకుంటున్నారని విమర్శించారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ జైశ్రీరాం అని అనకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. ఆయన రాముని పేరు చెప్పడం తప్ప నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామన్నారు. దేవుళ్లతో రాజకీయాలను ముడి పెట్టవద్దని అన్నారు.

న్యాయవాది డా. శ్రీనివాస్ రావు కావేటికి

సూర్యాపేటలో ఘన సన్మానం
తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్

సూర్యాపేట జిల్లా మహా: సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిషప్ దుర్గం ప్రభాకర్ నివాసంలోఅంతర్జాతీయ ప్రముఖ న్యాయవాది డా. శ్రీనివాస రావు కావేటి స్వదేశం వచ్చిన సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కు రావడం పట్ల హార్షం వ్యక్త పర్చాతూ ఆయన కు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్,పాల్వాయి అజయ్ లు శాలువా, మెమెంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా శ్రీనివాస్ రావు కావేటి అతర్జాతీయ న్యాయవాది గత సంవత్సరం పాస్టర్ ప్రవీణ్ పగడలా మృతి పై అతర్జాతీయ న్యాయ స్థానంలో మరియు సుప్రీమ్ కోర్టు లో కేసు వేసి క్రైస్తవుల తరుపున వాదించిన గొప్ప వ్యక్తి వారని ,ఇండియా, సోలిసిటర్, యూకే, నోటరీ పబ్లిక్ న్యూయర్క్ లో వదిస్తూ, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మథెర్ తెరిస్సా సోషల్ ఆర్గనైజేషన్ కు చీప్ ప్యాటారాన్ గా సేవా లందిస్తూ క్రైస్తవుల గొంతుక నేడు సూర్యాపేట లో వారిని కలుసుకోవడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మథెర్ థెరిసా సోషల్ ఆర్గనైజేషన్ (యన్. జి. ఓ.) నెట్ వర్క్ చైర్మన్ ఏడ్వాడ్ సామెల్ మద్దెల తదితరులు పాల్గొన్నారు

ఎస్ఆర్ యూనివర్సిటీకి గ్లోబల్‌లో అరుదైన గుర్తింపు
ఎస్ ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఏ. వరదా రెడ్డి

వరంగల్ హన్మకొండ మహా: వరంగల్ నగరం లోని ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎస్ ఆర్ యు టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ దీ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్-2026లో విశేష ఘనత సాధించింది. కంప్యూటర్ సైన్స్ విభాగంలో గ్లోబల్ ర్యాంక్ 601-800, జాతీయ ర్యాంక్ 21, అలాగే ఇంజినీరింగ్ విభాగంలో గ్లోబల్ ర్యాంక్ 601-800, జాతీయ ర్యాంక్ 18ను సాధించింది. ఈ ర్యాంకింగ్స్‌ను ఈ నెల 21న విడుదల చేశారు. ఇంతకు ముందు ఎస్ ఆర్ యూనివర్సిటీ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2026లో గ్లోబల్ ర్యాంక్ 801-1000, జాతీయ ర్యాంక్ 28ను పొందింది. ఈ ఘనత తో దేశంలో గ్లోబల్ ర్యాంక్ సాధించిన అతి పిన్న వయసు విశ్వవిద్యాలయాల్లో ఎస్ ఆర్ ఒకటిగా నిలిచింది.

టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలను బోధన, పరిశోధన, సైటేషన్లు, అంతర్జాతీయ దృష్టికోణం, పరిశ్రమ ఆదాయం వంటి ఐదు ప్రధాన ప్రమాణాల ఆధారంగా అంచనా వేసే అత్యంత విశ్వసనీయ ర్యాంకింగ్స్‌గా గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా ఎస్ ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఏ వరదా రెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, నైపుణ్యాధారిత బోధన, అధ్యాపకుల అభివృద్ధి, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, కోర్ ఇంజినీరింగ్ రంగాల్లో జరుగుతున్న ప్రభావవంతమైన పరిశోధనల ఫలితంగానే ఈ ర్యాంకింగ్ సాధ్యమైందన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ, అకడమిక్స్, పరిశోధన, మౌలిక వసతులు మరియు గ్లోబల్

ప్రమాణాలకు అనుగుణంగా ఎస్ ఆర్ యూనివర్సిటీ సాధిస్తున్న నిరంతర పురోగతికి ఈ గుర్తింపు నిదర్శనమన్నారు. అంతర్జాతీయ అనుభవం కలిగిన అధ్యాపకులు, ఆధునిక సదుపాయాలు, బలమైన పరిశోధనా సంస్కృతి ఈ విజయానికి ప్రధాన కారణాలన్నారు.
ఎస్ ఆర్ యూనివర్సిటీలో వ్యవసాయం, బిజినెస్, కంప్యూటర్ సైన్స్, ఎ1, ఇంజినీరింగ్, సైన్సెస్, హ్యూమానిటీస్ అనే ఐదు స్కూల్స్ ఉన్నాయి. ఇప్పటివరకు 6,000 వెలకు పైగా ఇండెక్స్‌ఎడ్ పరిశోధనా ప్రచురణలు, 800 కు పైగా క్యూ ఒక పేపర్లు, 1,500 కు పైగా పేటెంట్ ప్రచురణలు,95 పేటెంట్ మంజూర్లు, రూ.10 కోట్లకు పైగా పరిశోధనా నిధులు సాధించింది. ఎస్ ఆర్ ఇన్నోవేషన్ ఎక్స్ఛేంజ్ ఎస్ఆర్ఐఎక్స్ ద్వారా 170 కు పైగా స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం అందిస్తోంది.150కు పైగా రిక్రూటింగ్ కంపెనీలతో పాటు, మైక్రోసాఫ్ట్ నుండి రూ 51 లక్షల వార్షిక ప్యాకేజ్ వంటి అత్యున్నత ప్లేస్‌మెంట్‌ను ఎస్ ఆర్ యు సాధించింది. ఈ గ్లోబల్ గుర్తింపు ద్వారా నాణ్యమైన ఉన్నత విద్యలో భారతదేశం ప్రపంచ స్థాయిలో ఎదుగుతున్నదానికి ఎస్ ఆర్ యూనివర్సిటీ మరో ఉదాహరణగా నిలిచింది.

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లో మెజారిటీ స్థానాలు గెలిచి
బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేస్తాం...
మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఈరోజు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 12.13 వార్డులలో మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి పర్యటించారు, ఈ సందర్భంగా గ్రామ దేవతలు బొడ్రాయి,పోచమ్మ,ఈదమ్మ అమ్మేవార్లకు ప్రత్యేక పూజలు చేశారు,అనంతరం ఆయా వార్డుల పరిధిలోని కాలనీలలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు,గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత త్రాగునీటి సమస్య ఏర్పడింది అని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు,మార్పు మార్పు అని 420 హామీలు 6 గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బొంద పెట్టాలని కోరారు,స్థానిక ఎమ్మెల్యే వార్డులలో ప్రచారం చేయడానికి వచ్చినప్పుడు సమస్యలపై నిలదీయాలని,ప్రశ్నించాలని సూచించారు,BRS పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా సరే వారికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,BRS పార్టీ కౌన్సిలర్స్

గెలిపిస్తే కోట్లాడి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,గత పది ఏళ్లలో నాగర్ కర్నూల్ టౌన్ లో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో చేసిన వాటికి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతూ రెబ్బన్ కటింగ్ చేస్తూ తిరుగుతున్నారు అని ఎద్దేవా చేశారు,గత రెండేళ్లుగా మాయ మాటలు చెప్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు,వారి వెంట పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ
అధికారంలోకి రాలేరు
విజయసాయిరెడ్డి
లిక్కర్ స్కాంలో ముగిసిన ఈడీ విచారణ

అమరావతి, మహ
ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు హాజరైన వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేaయడంతో పాటు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి వల్లే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని, ఆ కోటరీ మాటలు నమ్మితే జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని తేల్చిచెప్పారు. గత ఏడాది రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విజయసాయి రెడ్డి, ఆ నిర్ణయంపై యూటర్న్ తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని, జూన్ తర్వాత తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడిస్తానని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా ఈడీ అధికారులు తనను ప్రశ్నించారని, అయితే అసలు ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని తాను భావించడం లేదని అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. మిథున్ రెడ్డి కోరిక మేరకు శ్రీధర్ రెడ్డి కంపెనీకి సిఫారసు చేసిన మాట వాస్తవమేనని, కానీ రూ.100 కోట్లు ఏర్పాటు చేయాలని జగన్ తనతో ఎన్నడూ చెప్పలేదని ఆయన

కుండబద్దలు కొట్టారు. ఈ సందర్భంగా జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి రెడ్డి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ చుట్టూ ఉన్న కోటరీ పెట్టే వేధింపులు, అవమానాలు తట్టుకోలేకపోయాను. ఆ కోటరీయే నన్ను పొగబెట్టి నెమ్మదిగా పార్టీ నుంచి బయటకు పంపించింది. కోటరీలోని కొందరు ఇప్పటికీ తింటూనే ఉన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాకు ఇప్పుడు గౌరవం లేకుండా పోయింది. ఈ కోటరీ మాటలు నమ్మడం కొనసాగిస్తే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు" అని ఘాటుగా విమర్శించారు. తాను 'నంబర్ 2' అనే మాట వాస్తవమేనని, కానీ, కేవలం తనపై కేసులు వచ్చినప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి మాత్రమే తనను నంబర్ 2గా ప్రచారం చేశారని విజయసాయి వాపోయారు. కానీ లాభాలు పంచుకోవడంలో మాత్రం తన స్థానం వంద తర్వాతనే అని అన్నారు. ఇక 'ప్రలోభాలకు లొంగిపోయారు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, ఆ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకుంటేనే తదుపరి ఆలోచన ఉంటుందని అన్నారు.

33 జిల్లాలు ఉంటాయి
జిల్లాల ఎత్తివేతపై భట్టి విక్రమార్క క్లారిటీ
తప్పుడు ప్రచారం జరుగుతోందన్న ఉప ముఖ్యమంత్రి

హైదరాబాద్, మహా : తెలంగాణలో కొత్త జిల్లాల పునర్విభజనపై గత కొద్దిరోజులుగా జరుగుతున్న రాజకీయ ఉత్కంఠతకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెరదించారు. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను తగ్గించబోతున్నారని పాత జిల్లాలను పునరుద్ధరిస్తారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు గత ప్రభుత్వం శాస్త్రీయత లేకుండా, కేవలం 'లక్కీ నంబర్' ఆధారంగా జిల్లాలను ఏర్పాటు చేసిందని విమర్శించిన నేపథ్యంలో ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటైన జిల్లాలను ఎత్తివేసే ఆలోచన ప్రస్తుత ప్రభుత్వానికి లేదని భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చిన సంగతి తెలిసిందే. దీనిపై ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. జిల్లాల విభజనలో భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోలేదని.. దీనివల్ల ప్రజలకు ప్రయోజనం కంటే ఇబ్బందులే ఎక్కువయ్యాయని మంత్రులు వ్యాఖ్యానించారు. ఈ విమర్శలతో ప్రజల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ జిల్లాల సంఖ్య తగ్గుతుందనే ఆందోళన మొదలైంది. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జిల్లాల ఎత్తివేత అనేది కేవలం తప్పుడు ప్రచారమని ప్రభుత్వానికి అటువంటి ఆలోచన గానీ, ప్రస్తావన గానీ లేదని క్లారిటీ ఇచ్చారు. ప్రజలకు పాలనను చేరువ చేయడమే తమ లక్ష్యమని, లేనిపోని అపోహలు నమ్మవద్దని ఆయన సూచించారు.

సింగరేణి ఆస్తుల రక్షణ మా బాధ్యత

సింగరేణి సంస్థలో భారీ కుంభకోణం జరుగుతోందంటూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. 'సింగరేణి అనేది ప్రజల ఆస్తి. దానిని దోపిడీకి గురి కాకుండా కాపాడే బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది' అని ఆయన వ్యాఖ్యానించారు. ఒడిశాలోని నైని బ్లాక్ గనుల సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ పేరుతో అక్రమాలకు తెరలేపారని విపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. ఈ అంశంపై రేపు పూర్తి వివరాలతో, ఆధారాలతో సహా మాట్లాడతానని విపక్షాల కుట్రలను ప్రజల ముందు ఉంచుతానని అన్నారు.

కేటీఆర్ కు నోటీసులు
డైవర్షన్ పాలిటిక్స్
- ఈ ప్రభుత్వానికి ప్రజలే డెత్ నోటీస్ ఇస్తారు
- బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి ఫైర్

ఖైరతాబాద్, మహా : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి గురువారం తీవ్రంగా స్పందించారు. బొగ్గు కుంభకోణం, మంత్రుల పంచాయతీలు బయటపెట్టి నిలదీస్తున్నందుకే కేటీఆర్ కు రేవంత్ రెడ్డి నోటీసులు ఇప్పించారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు మంత్రులను నిలదీస్తుండడంతో ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, దృష్టి మళ్లించేందుకు సిట్ నోటీసులు పంపుతున్నారని ఫైర్ అయ్యారు. కేటీఆర్... ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నిస్తున్నందు వల్లే పనికిమాలిన నోటీసులు ఇస్తున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోమని, హామీల అమలుపై ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టం చేశారు. కేటీఆర్ ఇలాంటి బెదిరింపులకు భయపడే రకం కాదని అన్నారు. డైవర్షన్ రాజకీయాలు చేస్తూ బొగ్గు కుంభకోణం బయటకు రాకుండా చూడాలనే ప్రయత్నం చేస్తున్నారని, ఈ ప్రభుత్వానికే ప్రజలు డెత్ నోటీస్ ఇచ్చే రోజు దగ్గరపడిందన్నారు.

బంద్రు నర్సింహులు 4వ వర్ధంతి

ఆలేరు, మహా: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు,ప్రజా విమోచన పత్రిక పూర్వ సంపాదకులు ,సిపిఐ(ఎంఎల్) జనశక్తి నాయకులు కామ్రేడ్ బంద్రు నరసింహులు 4 వ వర్ధంతి.. మరియు కామ్రేడ్:పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి 8వ వర్ధంతిని పురస్కరించుకొని బహుపేట గ్రామంలో ఆలేరు పట్టణంలో అమరవీరుల స్మారక స్తూపాల వద్ద వారిరువురి చిత్రపటాలకు అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించడం ఘనంగా జరిపారు. ఆలేరు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కామ్రేడ్:బంద్రు నరసింహులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అట్లాగే బాహుపేట గ్రామంలోని పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి స్మారక స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించి తదనంతరం అమరులకు జోహార్లు చెబుతూ మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రెండు తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ

మార్క్సిజం-లేనినిజం-

మావో ఆలోచన విధానం వెలుగులో పిడిత ప్రజల విముక్తి కొరకు భారత విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి,పొట్ల రామ నర్సయ్య, నీలం రామచంద్రయ్య, బంద్రు నరసింహులు,పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు ఎంతోమంది విప్లవ రాజకీయాల వెలుగులో ముందుకు సాగుతూ అమరులయ్యారని

ఈ సందర్భంగా గుర్తుచేశారు.వారికి ఈ సందర్భంగా విప్లవ జోహార్లు అర్పించారు.నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నగ్జల్బరీ,శ్రీకాకుళం,గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలకు వారధిగా,నాయకులుగా అన్నిరకాల అందదండలందించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆలేరు ప్రాంతంలో కామ్రేడ్: బండు నరసింహులు, కామ్రేడ్:పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి,ఏనుగుల పోచయ్య,కటకం అంజయ్య,బంద్రు నరసమ్మ ఇట్లా ఊరూరా డజండ్ల కొద్ది ఉద్యమం లో కొనసాగినారని గుర్తు చేసారు.వీరంతా తమకోసం కాకుండా పేద ప్రజల కోసం పోరాడినారని అన్నారు. అదే విదంగా దోపిడీ,పీడన, అసమానతలు రద్దుకావాలని కోరుకున్నారన్నారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాండ్ల సమ్మె,కూలీ రెట్ల పెంపుకోసం ప్రజలను కార్యోన్ముకులను చేసి వారిని ఉద్యమ పదాన నడిపించడంలో అమరవీరులు ఎంతో కృషి చేసినారని అన్నారు. భూస్వాములకు,దొరలకు,దోపిడీ దారుల ఆగడాలకు వ్యతిరేకంగా బంద్రు నర్సింహులు,పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు ఎంతోమంది పోరాడినారని గుర్తు చేసినారు.

సమస్త ప్రజల సమస్యల పరిష్కారంకై పోరాటమే ఏకైక మార్గమని ఎంచుకొని ముందుకు సాగుతున్న క్రమంలో అమరులైన అమరులందరికి ఈ సందర్భంగా మినప్రంగా విప్లవ జోహార్లు అర్పించారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం అవడం సరైంది కాదన్నారు.ప్రశ్నించే వారిని పాలకులు అణచివేయాలని చూడం సరైనది కాదన్నారు. అమరులను స్మరించుకుంటూ వారి బాటలో నిజాయితీగా ముందుకు సాగడమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరుల స్మారక కమిటీ నాయకులు పల్స యాదగిరి,AIFTU రాష్ట్ర నాయకులు: యాకయ్య,రైతు కూలీ సంఘం నాయకులు:ఇప్ప రామకృష్ణ, ఏనుగుల విష్ణు, నారాయణ శీను,పారెల్లి సత్తయ్య,పెద్దలు,కిష్టయ్య, మరియు పెద్ది రెడ్డి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి,మంగ మల్లేష్,పెంట రమేష్ (లాయర్)బండు నరసింహులు ,పెద్దిరెడ్డి బుచ్చ